# నకటులలో మనిషి




— కాటూరు రవీంద్ర-త్రివిక్రమ్

[illegible]

“[illegible] ... చరిత్రగతిని మార్చేసిన [illegible] ప్రకటించి వెళ్ళాడు [illegible]!

అయిపోయింది.

ఆ వేటితో ఎ. సి. ఆర్. (కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్) ఖరాయి.

గుండె పిడుస్సపోవటానికి ప్కె వెళ్ళిన పొయ్యి 'ఎర్రి'గా వెనక్కొచ్చింది. అక్కడి నుండి ఊపిరి [illegible] దాటింది.

గొర్రెక పిస్సి [illegible] గోజాలయింది, ఇంటి దగ్గర జ్ఞాపకం ఉండదు.

ఏది — ఇలాంటప్పుడే ఉపిరి పోతుంది! గుండె గొంతుకు, బిగుసు పోయినట్టు గుండెని నొక్కేసే అవాయి విప్పుటది. ఇంకా అలాగే ఉండిపోయింది.

వెళ్ళాలి.

తప్పదు.

వెళుతుంటే వెనక నికిలింతలు.

వెధవలు — నవ్వు పేసే పొరపాట్ల జ్ఞాపకం ఉంచుకోరు.

ఈ లోకంలో ఉన్న దోగమే ఇది!

'స్ప్రింగ్ డోర్' దాటి వెళ్ళాడు.

“కంగ్రాచ్యులేషన్స్, మిస్టర్ ఆనంద రావ్! యూ ఆర్ ప్రొమోటెడ్ ...”

పేట వాళ్ళాడు.

“అయామ్ వెరీ సారీ, సర్. ఇటువంటిదిలా జరగదు.” సిగ్గుతో సగం చచ్చి ఉన్నాడు ఆనందరావు.

“వాటీజ్ దిస్ జోక్! నీకు ప్రమోషన్ వచ్చిందోయ్...ఇదుగో—నా దగ్గర ఉంది ఆర్డరు.” కాగితం చేతి కిచ్చాడు మానేజరు.

ఆనందరావుకి నిజంగా మతి పోయినట్లనిపించింది.

వణుకుతున్న చేతులతో అందుకున్నాడు.

“ఈ నెల పదిహేను నుండీ ప్రొబేషన్ ఆఫీసరుగా బదిలీ చేస్తున్నాం ... ఆఫీసులో జాయిన్ కావలెను ...”

“థాంక్యూ...థాంక్యూ వెరీ మచ్, సర్!” ఇప్పటికి అతనిలో ఆనందవాహినికి కవాటాలు అడ్డు తొలిగేయి.

హస్తచాలనం చేస్తూ “ఈ రోజు కూడా ఆలస్యంగా వచ్చావ్, అవునా?! కనీసం ఆఫీసర్‌గా నయినా 'పంక్చు

టూరిట్' నిలబెట్టుకొంటానని ఆశిస్తాను ...'' అన్నాడు మానేజరు.

''తప్పక.'' కాంతి నిండిన మొహంతో అన్నాడు.

''ఓకే. యూ కెన్ గో.''

''థాంక్యూ, సర్.'' బయటు వచ్చాడు.

బయటు కొచ్చాకే ముఖ భంగిమ మార్చేశాడు. కొంచెం వికారం తెచ్చి పెట్టుకున్నాడు.

''ఏమాత్రం పొరికింది, గురూ?''

''చేతులు పిండిన ట్లున్నాయి!''

''ఉదయమే ఎన్ని గంటలకు నిద్ర లేచావు, మిత్రమా?'' కృష్ణమూర్తి వాక్యాలు ప్రాంతికం చదివాడు.

సీరియస్‌గా వెళ్ళి సీట్లో కూర్చున్నాడు.

తన పనిలో నిమగ్నుడైనాడు.

కొద్ది నిమిషాలపాటు అతని మీద భరోత్సాలు, విసుర్లు గాలితో స్వేచ్ఛగా విహరించాక సద్దు మణిగింది.

* * *

''సూడు, దినేష్! నిన్న నీతో 'ఇంపోర్టెడ్' సూటింగ్స్ గురించి చెప్పాను. ఇంకా ఉన్నాయా?''

కాఫీ 'సిప్' చెయ్యటం మాని ఆనందరావు కేసి ఆశ్చర్యంగా చూశాడు.

''ఒరేయ్, నిన్నటో పెద్ద లెక్చరిచ్చావ్. మధ్యతరగతి వాడికి 'సూటింగ్స్' అందని ద్రాక్షపళ్ళని, సంవత్సరం నుండీ నీ కుర్రాడికి బట్టలు కొనలేదని, నీ ఆవిడకి చీరలు లేవని, వాళ్ళని చూస్తే బాధగా ఉందని ...''

''స్టాప్, స్టాప్, స్టాప్! అది నిన్న ... దాంట్లో అబద్ధం లేదు. ఈ రోజు జీవితం మలుపు తిరిగింది. నాకు ఆఫీసర్‌గా ప్రమోషన్ వచ్చింది.''

''ఓరి, ఇడియట్! ఇంత లేటుగానా చెప్పటం? ! కమాన్. గెట్ రెడీ ఫర్ బిగ్ పార్టీ.'' భుజం మీద చరిచేడు.

''ఒరేయ్! నా చేతి కింకా డబ్బులేమీ రాలేదు. నన్ను ముందుగా అప్పుల్లో దించెయ్యకు.''

''నీకు అప్పిచ్చే గలవాణ్ణి నేనుండగా ఇంకేం భయం?''


''అద్సరే. ముందు ఆ సూటింగ్స్ చెయ్యి జారకుండా చూడు.''

''మరేం భయం లేదు. ఈ రోజే వాటిని టైలర్ కిప్పించే బాధ్యత నాది. పద్దాం, పద...''

లేచారు.

''ఒరేయ్! జీవితం ఎంత విచిత్రం!'' విస్మయానికి, ఈ రోజుకీ తేడా తలుచుకుంటూ అన్నాడు ఆనందరావు.

''అసలు మనిషే ఒక విచిత్రం! ఆ విచిత్రంలో నుంచే అనేక విచిత్రాలు పుడతాయి.'' నవ్వేడు దినేష్.



బయలు
చిత్రం—జె. ఎల్. నారాయణ (కర్నూలు)

''క్రొత్త సూట్‌తో నేను బాగుంటానా?''

''ఆఫీసర్‌లా ఉంటావ్! నీకేంరా— మంచి పర్సనాలిటీ ఉంది.''

''పొగడకు. గర్వం వచ్చేస్తుంది.''

''ఫర్వాలేదు. రోగం వస్తుందన్న భయం ఉన్నా ఎప్పుడూ పనికిరానివి అరగించకు. నీకు గర్వం వచ్చే ప్రమాదం లేదు.''

''ఇంట్లో ఇప్పుడివరికీ నా ప్రమోషన్ గురించి చెప్పదలుచుకోలేదు!''

''పూర్ చేప్స్! కనీసం మీ ఆవిడకి చెప్పరా ... నీతో ప్రతిదీ ఆవిడకు సగం కదా?''

''నా కదో సరదా! మనుష్యుల మనస్తత్వాల్ని పరీక్షించి, వాళ్ళమీద పరిస్థితుల ప్రభావాలను గుర్తించడం... అందువల్ల ఆలస్యంగా చెబుతాను.''

''నీ 'సైక్రియాటిస్ట్'గానో తర్ఫీదు కావలసింది నువ్వు.''

''థాంక్స్ — చాలా రోజులకు నా హాబీ గుర్తించిన వాడివి నువ్వొక్కడివే!''

ఇద్దరూ బిగ్గరగా నవ్వేశారు.

రోడ్డుమీద వెళుతున్న వాళ్ళు ఆగి, విడ్డూరంగా ఆ ఇద్దరికేసి చూశారు.

* * *

''మధూ! ఏయ్, మాధవీ ...''

వంటింట్లోంచి పరుగున వచ్చింది. కంగారుగా భర్తని చూసి తెల్లబోయింది.

''ఏమిటే, మీరేనా! ఎంత బాగున్నారండి!'' మురిసిపోయింది.

''బాగుంది నేనా, ఈ సూటా?''

''అదేమిటండీ — సూటు. సూటులో మీరు ఎంతో బాగున్నారు. అచ్చం ఆఫీసర్లా ఉన్నారు.''

''బాగుంది! సూట్ వేసుకున్నాను గనుక ఆఫీసర్ని కావాలంటావ్. ఎవరన్నా వింటే నవ్విపోగలరు. దీనికి నాలుగొందలు అయ్యింది!''

మాధవి ఉలిక్కిపడింది.

''నాలు గొందలా? !''

''మరేమి టనుకున్నావ్? ఇది ఫారిన్ గుడ్డ.''

ఆమె ఉత్సాహం సగం చల్లారి పోయింది.

మౌనంగా వంటింటివైపు వెళుతున్న భార్యని కొంగు పుచ్చుకుని వెనక్కి లాగేడు.

''ఏం? అలా గుంయిపోయావేం?''

''ఏం, లేదు.'' నిర్లిప్తంగా అంది.

''నీకు చీరలు కొనలేదనేగా?''

పేలవంగా నవ్వింది.

''బాబుకి, పాపాయికి బట్టలు తేలేదనా?''

ఆ నవ్వు అలాగే ఉంది.

''నాకు మౌనం చాలా అయిష్టం. సమాధానం కావాలి.'' మొహం జేవురించింది.

''మనం ఎదిగామా? నిజంగా ఎదిగామా? ఎదగాలని ఎగిరి క్రింద పడుతున్నామా అనిపించింది. అంతే!''

''వెరీ గుడ్! కథ వ్రాయి బాగుపడతావ్.'' వ్యంగ్యంగా అన్నాడు.

''జీవితం కంటే పెద్ద కథ ఏముంటుంది! వస్తాను. వంటింట్లో అన్నం పొంగిపోతుంది.''

''నిజం, మాధవీ! నా సంతోషం కూడా అంతే. పొంగింది. పోయింది కూడా.''

''ఎందుకని?''

''నే నేమని కలలు కన్నానో తెలుసా? ఈ సూటులో నిన్ను చూసి, ఓ ఎర్ర గులాబీ తెచ్చి, అందంగా అమర్చి, తియ్యటి ముద్దు ...''

ఆమె లేదు!

అన్నం అప్పటికే పొంగి ఒలికిపోయింది.

'స్టౌ' సగం చల్లారింది.

సూట్ విప్పేసి, భద్రంగా మడతలు పెట్టి, పెట్టెలో ఉంచాడు. లుంగీతో కుర్చీలో కూలబడి సిగరెట్ వెలిగించాడు.

* * *

''మీ కో సంగతి తెలుసా?''

''ఏమిటది?''

''ఈ దేశంలో ఈ ఏడాది వానల్లేవు. కరువొచ్చింది. ప్రజలు అల్లాడిపోతున్నారు.''

''అది ఈ దేశం జన్మహక్కు!''

''ఈ హక్కుల వెనక బుక్కులున్నాయి. చెబుతా, వినండి. మన ఆనందరావ్ అందరికంటే ఆఫీసుకి ముందొస్తున్నాడు. మానేజర్‌గారు అతనికేసి ఎంతో స్నేహంగా చూస్తున్నాడు. మీరు గమనించారా?''

''అందరూ గమనిస్తే వినేవాళ్ళు ఎవరు, చెప్పేవాళ్ళెవరు? !''

నవ్వేరు అందరూ.

గోవిందం 'నోటీసు' ఇచ్చాడు చదవటానికి. సాయంత్రం పార్టీ! అమాంతం ఆనందరావు సీటుకి పరుగెత్తారు.

''కంగ్రాట్స్, గురూ! మాకు తెలియనే తెలియదు. ఆఫీసరయ్యాక మేం జ్ఞాపకం ఉంటామా?''

''అంత తేలిగ్గా మరిచిపోను.'' హుందాగా నవ్వేడు.

* * *

తలుపు శబ్దం వినిపించగానే తీసింది మాధవి.

తూలి ముందుకొరిగేడు ఆనందరావు.

గుప్పున వాసన!

ఆశ్చర్యంతో బిగుసుకుపోయి శిలలా నిలబడి చూస్తోంది.

''ఏమి టలా చూస్తావ్? నేను— ఆనందరావుని. నీ మొగుణ్ణి. పేరు మర్చేశావా? లోపలికి రావచ్చా?'' కాళ్ళు అస్థిరంగా ఉన్నాయి.

''రండి...'' ఎలాగో గొంతు పెగుల్చుకుంది.

తాగిన వాళ్ళని చూస్తే వచ్చే భయం మాధవికి.

బరువుగా అడుగులు వేస్తూ వచ్చాడు.

తలుపులు వేసింది.

